COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,

ప్రచురణార్థం/ ప్రసారార్థం : తేది : 29 మార్చి, 2020.

కరోనా బాధితులను ఆదుకోండి - విరాళాలకు సిపిఐ(యం) విజ్ఞప్తి

కరోనా మహమ్మారి తీవ్రంగా వేధిస్తున్న నేపథ్యంలో రోజువారీ కూలీలు, అసంఘటిత కార్మికులు, వలస కార్మికులు, చిన్న చిన్న వీధి విక్రయదారులు, అనాథలు తదితర పేదలు పనులు కోల్పోయారు. తిండి గడవడం కూడా కష్టంగా ఉంది. పిల్లా పాపలతో సహా కుటుంబాలకు కుటుంబాలే వీధుల్లో పడ్డాయి. ఇలాంటి వారిని మానవతా దృక్పథంతో దాతలు ఆదుకోవాలని సిపిఐ(యం) విజ్ఞప్తి చేస్తున్నది.

ఇప్పటికే వివిధ జిల్లాలలో బియ్యం పంపిణీ, భోజనాలు వండి పెట్టడం, మాస్కులు, సబ్బులు సరఫరా చేయడం, వీధుల్లో బ్లీచింగు చల్లడం వంటి సేవా కార్యక్రమాలు సిపిఐ(యం) చేపట్టింది. పార్టీ కార్యకర్తలు ప్రజలను కరోనాపై జాగృతం చేయడానికి తమ వంతు కృషి చేస్తున్నారు. లాక్ డౌన్ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ కార్యకర్తలు శక్తి కొద్దీ ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ ప్రారంభించిన ఈ కృషికి దాతలు విరాళాల రూపంలోనూ వస్తు రూపంలోనూ అందించాలని కోరుతున్నాము.

విరాళాలు పంపదలచుకున్న వారు ఈ క్రింది బ్యాంకు అకౌంటుకు ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ చేయాలని మనవి చేస్తున్నాము.

అక్కౌంట్ నెం	:	**62109192143**
అక్కౌంట్ పేరు	:	**సిపిఐ(యం) పీపుల్స్ రిలీఫ్ ఫండ్ (CPI(M) PEOPLES RELIEF FUND)**
బ్యాంకు	:	**ఎస్‌బిఐ (SBI)**
బ్రాంచి	:	**బీసెంట్‌రోడ్, గవర్నర్‌పేట (BECENT ROAD, GOVERNORPET)**
ఐఎఫ్ఎస్‌సి కోడ్	:	**ఎస్‌బిఐఎన్0020343 (SBIN0020343)**

(పెనుమల్లి/మధు)
రాష్ట్ర కార్యదర్శి